



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు 8






















# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం..


వివరాలు లోపలి పేజీల్లో...

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం







**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కె. చైతన్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, డీసీపీ కేజీవీ సరిత, ప్రోటోకాల్ డైరెక్టర్ టి. మోహన్ రావులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఏఎస్‌పి కాకినాడ పి దేవరాజ్ మనీష్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గాఏపీఎస్‌పీ శ్రీకాకుళం 1వ బెటాలియన్ జి.రాఘు లు వ్యవహరించనున్నారన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్‌పీ 5వ బెటాలియన్ (విజయనగరం), తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఏపీఎస్‌పీ 3వ బెటాలియన్ (కాకినాడ), ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌సిసి బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, విశాఖపట్నం, ఏపీఎస్‌పీ బెటాలియన్‌తో పాటు ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో పాల్గొంటాయని, మంగళగిరి ఏపీఎస్‌పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ప్రదర్శించనున్నాయని ఆయన తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్, గుప్తా, ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ఏ.డి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ డిజిపి ఎన్ మధు సూదన్‌రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అలంకృత శకటాలు పెరేడ్ లో పాల్గొంటాయన్నారు. గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ప్లానింగ్, సిఆర్‌డిఏ, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఆర్‌టిజిఎస్, పంచాయతీరాజ్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్, అటవీ, రవాణా, ఏపి మ్యారెన్‌టైన్ బోర్డు, వైద్య కుటుంబ సంక్షేమ, విద్య, వ్యవసాయ, సెర్ఫ్, మహిళా శిశు సంక్షేమం, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, పట్టు పరిశ్రమ, టూరిజం, మెప్మా, ఎనర్జీ తదితర శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## పులివెందుల, ఒంటిమిట్ట గెలుపుతో సంబరాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించినందుకు అవనిగడ్డ తెలుగు దేశం మండల పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సీనియర్ కూటమి నాయకులు చందన నరసింహారావు సీనియర్ తెలుగుదేశం నాయకులు సిద్దాబత్తని హరినాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి పుల్లగోరు రాజేంద్ర, బచ్చు మురళి చిట్టిబాబు కు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత ఆ ప్రాంత ప్రజలు ఓటు బాక్సులో స్లిప్పులు వేయడానికి బట్టి జగన్మోహన్ రెడ్డి పాలన అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షుడు అన్నపురెడ్డి లక్ష్మణరావు, దాసరి శీను పిరాటి రాంబాబు, సనక బాలకృష్ణ, బొప్పన తాతయ్య, గరికపాటి శ్రీను, మత్తి సుబ్రహ్మణ్యం మురాద్,లింగం బాబురావు, కృష్ణలాల్, ధరాబత్తు శ్రీను, దేగల రాఘవతో పాటు పలువురు బాణాసంచాలన కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## హర్ గురించి తిరంగ ర్యాలీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.జి. నాగార్జున నేతృత్వంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ సేవా పథకం యూనిట్ 1 యూత్ రెడ్ క్రాస్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ సంయుక్తంగా నిర్వహించిన మెగా ర్యాలీలో విద్యార్థులు మేరా భారత్ మహాన్ కి జై, భారత్ మాత కీ జై, మన జెండా మన గౌరవం, అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి రాజీవ్ గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ చౌక్ వద్ద యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.జి. నాగార్జున,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా ఏ వీర కుమారి, ఐక్యుఎస్సి కోఆర్డినేటర్ రాజనాల అంకారావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గరికపాటి హరిప్రసాద్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది రెడ్ క్రాస్ యూనిట్ అవనిగడ్డ బ్రాంచ్ సభ్యులు విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి వెండి కిరీటం బహుకరించిన ముప్పిడి కుటుంబ సభ్యులు

**పామర్రు ఆగస్టు 14 మేజర్ న్యూస్ :** పామర్రు లోని శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు అయిన ముప్పిడి కుటుంబ సభ్యులు వెండి కిరీటం బహుకరించారు. స్థానిక బిన్నీ షాపు యజమాని ముప్పిడి బాబు, పార్థసారధి లు అయ్యప్ప స్వామికి వెండి కిరీటం, కర్ణ ఆభరణాలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి సాంబశివరావు, తాడిశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు


### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రకాశం బ్యారేజీలో వరద ఉధృతి అధికంగా ఉన్నందున జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వారి చాంబర్ నుండి జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో వరద పరిస్థితులపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి డివిజన్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ ఎగువన భారీ వర్షాల కారణంగా 5 లక్షల క్యూసెక్కులకు మించి వరద ప్రవాహం వస్తుందని, ఆ నీటిని బ్యారేజీ గేట్లు అన్నీ ఎత్తి కృష్ణా నదిలోకి వదలడం జరిగిందన్నారు. ఇప్పటికే మొదటి స్థాయి ప్రమాద హెచ్చరిక జారీచేయడం జరిగిందని, మరో రెండు మూడు గంటలలో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, 5.67 లక్షల క్యూసెక్కులు దాటితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందన్నారు.

జిల్లాలోని అధికారులు ముఖ్యంగా జలవనరులు, రెవిన్యూ, పోలీసు, రవాణా, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వ్యవసాయ తదితర శాఖల అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే లంక గ్రామాలకు నీరు ఎక్కువగా చేరి ఉందని తెలుస్తోందన్నారు. ఎక్కడైనా రహదారులు తెగిపోయి ఉంటే వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనచోట్ల లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భవతులు,పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు కావలసిన పడవలను, ఇసుక మూటలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పడవలను తీసుకొచ్చే ట్రక్కులను, ఆపరేటర్లను, క్రేన్లను రవాణా శాఖ, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తీసుకురావాలన్నారు. ఎక్కడైనా రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగితే, నిధులకు ఎలాంటి కొరత లేదని ముందు పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు అందరూ ఒకే చోటికి వెళ్లకుండా అవసరమైన అన్ని ప్రాంతాలకు వెళ్లి అక్కడ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు చాలా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వరద అంచనా వేస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు కావలసిన ఆహారము, మంచినీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పెనమలూరు, తోట్లవల్లూరు మండలాల పరిధిలో వరద ఉధృతి అధికంగా ఉన్నందున అక్కడ లోతట్టు ప్రాంత ప్రజలను తరలించే ఏర్పాట్లు వెంటనే చేపట్టాలన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాలని కాకుండా అధికారులు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో పర్యటించి వరద పరిస్థితులను అంచనా వేసి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కాజ్ వే గాని కిందిస్థాయి వంతెనలపై వరద నీటి ప్రవాహం ఉంటే ప్రజలు ఎవరూ దాటకుండా వీఆర్వోలను, పోలీసులను గట్టిగా నిఘా ఉంచి పర్యవేక్షించాలన్నారు. గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ బుడమేరు వరద ప్రవాహం నిలకడగా ఉందని ప్రస్తుతం డ్రైనేజీ, జల వనరుల శాఖ అధికారులతో మాట్లాడుతున్నామని ప్రస్తుతం 5000 క్యూసెక్కుల నీరు బుడమేరుకు వదిలారని ఇంకా 7వేలకు చేరుకోవచ్చన్నారు. కేసరపల్లి, నందివాడ పుట్టగుంట, ఉంగుటూరు మండలం ఇందుపల్లి వంతెనల వద్ద ఒక అడుగు తగ్గులో వరద నీరు ప్రవహిస్తుందని, ఇంకా ఉధృతి పెరిగితే అక్కడ పోలీసులను, వీఆర్వోలను ఉంచి ప్రజల రాకపోకలు జరగకుండా చూస్తామని కలెక్టర్కు వివరించారు. నాగాయలంక మండలంలో ఎదురు మొండి గొల్లమంద మధ్య రహదారి కొంత దెబ్బతిన్నట్లు సమాచారం వచ్చిందని, ఆ రహదారిని వెంటనే పునరుద్ధరించాలని ఇన్చార్జి కలెక్టర్ పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావును ఆదేశించారు. కోడూరు మండలంలో విశ్వనాధపురం వద్ద బలహీనంగా ఉన్న గేట్లను పటిష్టపరచాలన్నారు. ఎడ్లంక రహదారి తెగిపోయే అవకాశం ఉన్నందున దానిని వెంటనే పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పెనమలూరులో 16 పడవలు, అవనిగడ్డలో 20 పడవలు సిద్ధంగా ఉన్నాయని మత్స్యశాఖ జేడీ నాగరాజ కలెక్టర్కు వివరించారు. ఈ టెలికాన్ కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డిఓలు బాలసుబ్రమణ్యం, స్వాతి, హేళ షారోన్, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నేడే నందిగామలో జైహింద్ హాస్పిటల్ ప్రారంభోత్సవం



**నందిగామ, ఆగస్టు 13, మేజర్ న్యూస్:** పట్టణంలో నేడే నూతనంగా " జై హింద్ " హాస్పిటల్ ప్రారంభిస్తున్నట్లు, 24 /7 సామాన్యుడికి అందుబాటు లో వైధ్య సేవలు అందజేస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్లు, మేజర్ - డాక్టర్. జి. " యశ్వంత్ "డాక్టర్" ఆశం భావన "తెలిపారు. గురువారం నాడు పాత్రికేయు లతో మాట్లాడుతూ నందిగామ రైతు పేట, యస్.బి.ఐ. బ్యాంక్ పక్కన, పాత మదర్ థెరిస్సా హాస్పిటల్లో ఆగస్టు - 15 - 2025 సం స్వతంత్ర దినోత్సవం రోజున జై - హింద్ హాస్పిటల్ ను నూతనంగా ప్రారంభిస్తున్నామని తెలియ జేయుటకు సంతోషి స్తున్నామని విలేఖరుల సమావేశం లో మేనేజింగ్ డైరెక్టర్, మేజర్ - డాక్టర్. జి." యశ్వంత్ " తెలియజేశారు.ఈ సందర్భంగా మేజర్ డాక్టర్. " గోపిశెట్టి యశ్వంత్ " మాట్లాడుతూ ఎంబిబిఎస్. ఆంధ్ర మెడికల్ కాలేజీ, యం.డి.,ఎయిమ్స్ లో పూర్తి చేసి ఆర్మీ లో 5 సం,, రాలు వైద్య సేవలు అందించటం జరిగింది.నందిగామ లో చిన్న చిన్న వైద్య సేవల కోసం కూడా విజయవాడ వెళ్లడం జరుగుతుందని, అనుకున్నంత స్థాయిలో నందిగామ లో సరైన వైద్య సేవలు అందుబాటులో లేవనే ఉద్దేశం తో నందిగామ లో తక్కువ ఖర్చు తో మెరుగైన వైద్య సేవలు సామాన్యుడికి కూడా అందుబాటు లో ఉండే విధంగా ముఖ్యమైన అన్ని విభాగాల వైద్య బృందం తో జై - హింద్ హాస్పిటల్ 24/7 ను నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.మేనేజింగ్ డైరెక్టర్., డాక్టర్. " ఆశం భావన " మాట్లాడుతూ ఆంధ్ర మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్. పూర్తి చేశానని యండి., తిరుపతి రుయా హాస్పిటల్ (జనరల్ మెడిసిన్) లో పూర్తి చేశానని డబ్బు సంపాదన అనేది కాకుండా పేదలకు సేవ చేయాలనే ఆశయంతో జై - హింద్ హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని అన్నారు.లక్ష రూపాయలు అయ్యే వైద్యం 10 నుండి 20 వేల లోపు వీలైనంత వరకు అతి తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందించటం జరుగుతుంది.జై - హింద్ హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా ఆగస్టు - 31 వరకు అందరికీ ఉచిత వైద్య సేవలు అందించ బడును.రిటైర్డ్ ఆర్మీ సైనికులకు, 80 సం,, రాలు పైబడిన వృద్ధులకు, నవోదయ విధ్యా లయాల లో చదివి ఉన్న వారికి వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య సేవలు అందజేయబడును.గుండెపోటు, పక్ష వాతం, ఆస్తమ, శ్వాస, విష జ్వరాలు, హృదయ వైఫల్యం, విషం, పాము కాటు,24 గంటలు ఐ సి యు. సంరక్షణ, ఎయిమ్స్ అనుభవం ఉన్న డాక్టర్ల చే పర్యవేక్షణ, అత్యవసర సమయం లో డాక్టర్ల చే తక్షణ స్పందన, షుగరు, హెచ్ బి ఏ వన్ సి పరీక్షలు, రక్తపోటు, కొలెస్ట్రాల్ పరీక్షలు, కిడ్నీ ఫంక్షన్ పరీక్షలు, ప్రతి సంవత్సరం కన్ను పరీక్ష (ఫండస్), ప్రతి సంవత్సరం పాద సంరక్షణ స్క్రీనింగ్, ఆహారం, జీవనశైలి సలహా, రెగ్యులర్ ఫాలో - అప్ సందర్శన లు మొదలగునవి నిర్వహిస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాద్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఆర్డీవో బాలకృష్ణ, ఏసీపీ తిలక్, కమిషనర్ లోవరాజు తదితర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొనున్నట్లు పరిసర ప్రాంత ప్రజలకు అందరికీ ఆహ్వానం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ డైరెక్టర్ కనపర్తి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయడం హాస్యాస్పదం




**నందిగామ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నె కంటి జీవరత్నం ప్రెస్ మీట్ లో మాట్లాడారు.శాసనసభ్యురాలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదం అన్నారు.గతంలో మీరు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మీరు మా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని పలుపర్యాయాలు దుర్భాషలాడిన, ఏక వచనంతో దుర్భాషలాడిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మస్తాన్, శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శాఖమూరి కోటేశ్వరమ్మకు పలువురి ఘన నివాళులు

**నందిగామ, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** పట్టణం లోని సీఎం రోడ్డులో సీనియర్ పాత్రికేయులు శాఖమూరి మల్లికార్జున రావు మాతృమూర్తి వియోగం చెందారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు,మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు,కూటమి నేతలు, అధికారులు,పాత్రికేయులు పాల్గొని కోటేశ్వరమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు.అనంతరం అంతిమయాత్ర ఘనంగా నిర్వహించారు.

# యాక్సిస్ మాక్స్ లైఫ్ ప్రీమియం వార్షిక ప్రాతిపదికన 23% లాభం

## ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో 32% పెరుగుదల

**విజయవాడ, మేజర్ న్యూస్ :** మొదటి వార్షిక'26 లో తమ అభివృద్ధి గమనాన్ని కొనసాగిస్తూ, ఆక్స్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ("ఆక్స్ మాక్స్ లైఫ్"/ "కంపెనీ"), పూర్వం మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ గా పిలువబడినది, కొత్త వ్యాపార వృద్ధి (ఇండివిద్యువల్ అడ్జస్టెడ్ ఫస్ట్ ఇయర్ ప్రీమియం) 23% పెరిగి రూ.1,553 కోట్లు చేరింది, ఇది ప్రైవేట్ మార్కెట్ షేర్ను 121 బేసిస్ పాయింట్లు పెంచి 10.0% కు చేరింది. కొత్త రిటైల్ పాలసీల సంఖ్య 10% పెరిగింది. ఈ కొత్త వ్యాపార వృద్ధి అన్యుయిటి లో 40%, రిటైల్ ప్రొటెక్షన్ %డ% హెల్త్ లో 36%, ఎన్పిఎఆర్-సేవింగ్స్ నుండి 41% వృద్ధి ద్వారా ప్రేరితమైంది. అదనంగా, యాక్సిస్ మ్యాక్స్ లైఫ్మొదటి వార్షిక' 26 లో 15 కొత్త భాగస్వాములను విజయవంతంగా ఆన్ బోర్డ్ చేసింది, అందులో 8 రిటైల్ 7 గ్రూప్ వ్యాపార భాగస్వాములు ఉన్నాయి.మరింతగా, రీన్యువల్ ప్రీమియం 17% పెరిగి రూ.3,873 కోట్లు చేరింది, ఇది గ్రాస్ రిట్రైటన్ ప్రీమియం ను రూ.6,397 కోట్లు చేసింది, ఇది గత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం కంటే 18% వృద్ధి. అదనంగా, ఆక్స్ మాక్స్ లైఫ్ '26 లో న్యూ బిజినెస్ మార్జిన్స్ 20.1% గా నమోదు చేసింది, గత సంవత్సరం 17.5% తో పోల్చితే. న్యూ బిజినెస్ విలువ లాభదాయకతను కొలిచే ప్రమాణం, మొదటి వార్షిక'26 లో 32% వృద్ధిని అనుభవించింది, ఇది ఉత్పత్తి మిశ్రమ అభివృద్ధి వల్ల సాధ్యమైంది.ప్రశాంత్ త్రిపాఠి, సిఇఓ, మేనేజింగ్ డైరెక్టర్, ఆక్స్ మాక్స్ లైఫ్, అన్నారు: "మేము ఆర్థిక సంవత్సరాన్ని సానుకూల గమనంతో ప్రారంభించాము, ఇండివిద్యువల్ అడ్జస్టెడ్ ఫస్ట్ ఇయర్ ప్రీమియంలో 23% పెరుగుదలను సాధించడం. ఈ బలమైన వృద్ధి సమతుల్య ఉత్పత్తి మిశ్రమం, విస్తారమైన వైవిధ్యమైన పంపిణీ జాలం, వినియోగదారుల అవసరాలను తీర్చేందుకు నవీనతపై నిశ్చయమైన దృష్టితో నిర్మించబడింది. మా న్యూ బిజినెస్ మార్జిన్ మొదటి త్రైమాసికంలో 20.1% గా గణనీయంగా

AXIS MAX
LIFE INSURANCE

మెరుగైంది, అలాగే న్యూ బిజినెస్ విలువ 32% యోవై వృద్ధిని నమోదు చేసింది, ఇది సానుకూల, వ్యూహాత్మక మార్కెట్ దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది ఆక్స్ మాక్స్ లైఫ్ ప్రైవేట్ ఇండస్ట్రీ మార్కెట్ షేర్ లో 121 బేసిస్ పాయింట్ల పెరుగుదలను అందించింది. ఈ ప్రదర్శన మా ఆపరేషనల్ సమర్థతను మాత్రమే కాకుండా, సుస్థిరమైన, దీర్ఘకాలిక విలువను ఉత్పత్తి చేయగలిగే సామర్థ్యాన్ని కూడా ప్రదర్శిస్తుంది. మేము ముందుకు సాగుతున్నప్పటికీ, మా ఆశయాలు స్పష్టమైనవి ప్రగాఢమైనవి: పరిశ్రమ వృద్ధిని మించిపోయే కొనసాగించడమే కాకుండా, భారతదేశంలో టాప్ 3 ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటిగా మారేందుకు ముందుకు పోవడం."నవీనతపై దృష్టి పెట్టిన సంస్థ, "ఆక్స్ మాక్స్ లైఫ్ యాప్" అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించింది, ఇది లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను వెల్‌నెస్ ప్రయోజనాలతో విలీనం చేస్తుంది. ఈ యాప్ అనేది వినియోగదారులకు సమగ్ర, డిజిటల్ పరిష్కారం, ఇది లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహణను సులభతరం చేయడం, సమగ్ర వెల్‌నెస్‌ను ప్రోత్సహించడం మొత్తం వినియోగదారు అనుభవాన్ని మెరుగు పరచడం కోసం రూపొందించబడింది.ఇతర విషయాలపై వినియోగదారులపై తమ మళ్లీ రిపీట్ చేస్తూ, కంపెనీ క్లెయిమ్స్ రేషియోలో పరిశ్రమలో అగ్రస్థానంలో నిలిచి, 99.70% రేషియోతో కొనసాగుతోంది. కంపెనీ 2025 లో 'టాప్ 100 కంపెనీలలో అగ్రస్థానంలో ఉండటానికి జిపిటి 28వ స్థానం పొందింది, ' కేటగిరీలో, కేటగిరీలో భారత్‌లో అగ్ర స్థానాల్లో నిలిచింది.

## ప్రభుత్వ ఉత్తర్వు 509ను తీవ్రంగా ఖండిస్తున్నాము



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలలను సేఫ్ క్లోజర్ ఈ నెల 13న నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ)నం. 509ను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చర్య రాష్ట్రంలోని వైద్య విద్య ఆశావహుల ఆకాంక్షలను దారుణంగా కాలరాయడమే. ఈ తొమ్మిది వైద్య కళాశాలలను ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పగించడం ప్రస్తుత టిడిపి ప్రభుత్వం యొక్క ప్రైవేటీకరణ ఎజెండాను సూచిస్తుంది, ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్టి తమ సన్నిహితులకు దోచి పెడుతోంది. వైయస్ఆర్‌సిపి పాలనలో, వైద్య విద్య అవకాశాలను పెంచడానికి, మారుమూల ప్రాంతాలలో సూపర్‌స్పెషాలిటీ చికిత్సలను అందించడానికి ప్రతి పార్లమెంటు విభాగంలో ఒక వైద్య కళాశాలను స్థాపించాలనే ఉద్దేశ్యం ఉంది. కానీ జిఓ నం. 509 ద్వారా ప్రస్తుత టిడిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేక, పేద వ్యతిరేక ఎజెండాగా పరిగణించబడుతుంది. గత రెండు విద్యా సంవత్సరాలలో ప్రభుత్వం ఒక్క అదనపు మెడికల్ సీటును కూడా పొందలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యార్థుల అవకాశాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, ఈ వైద్య కళాశాలలు ప్రభుత్వ సంస్థలుగా ఉండి, సరసమైన వైద్య విద్యను అందించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. స్థానిక జనాభా అవసరాలను, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో, సూపర్ స్పెషాలిటీ చికిత్సలను అందించడం ద్వారా తీర్చాలి. ఈ జివో నంబర్ 509 వైద్య విద్యార్థులను, ప్రజలను తీవ్రంగా నిరాశపరిచింది.

## ఆర్టిఐ యాక్ట్ గూర్చి అవగాహన



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ఏ కొండూరు సహ కార సంఘంలో ఆర్.టి.ఐ యాక్ట్ గూర్చి రైతులకు అ వగాహన కల్పిం చారు. ఆర్ టి ఐ యాక్ట్ ద్వారా అం దించే సేవలను ఎలా సద్వినియోగించుకోవాలి అనే అంశం పై ఎ కొండూరు సహకార సంఘంలో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సంఘములో నూతనంగా పదవీ బాధ్యత లు తీసుకున్న సంఘ చైర్మన్ మూతకారాటపు హరి బాబు, పర్సన్ తూము వెం కటేశ్వర రావు, పర్సన్ భూక్యా చిలక, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా యూరియా అందించాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని సొసైటీల ద్వారా యూరియా అందించాలని రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి అన్నారు. ఏ కొండూరులో గురువారం అగ్రికల్చర్ అధికారికి యూరియా కొరత లేకుండా అందించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అమ్మిరెడ్డి మాట్లాడుతూ మండలం లో మెట్ట పంట వేసి రెండు నెలలు, వరి పంట వేసి నెల రోజులు కావస్తున్న రైతులకు యూరియా అందించడం లో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ప్రవేటు వ్యాపారుల దగ్గర యూరియా కొరకు వెళితే క్యాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని అంటున్నారని, అది ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. నానో యూరియా, నానో డి ఏ పి వాడండి అని రైతులను బలవంతం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలం లోని అన్ని సోసైటీల ద్వారా యూరియా ను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం మండల అధ్యక్షులు బొమ్మేన శ్రీను, కౌలు సంఘం నాయకులు ఆనందరావు, యోహాను, పంబి వెంకటేశ్వరావు, మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆర్. పేట పీఎస్ పరిధిలో 14 మందికి జరిమానా



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఆదేశాలు ప్రకారం కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగా ధరరావు ఉత్తర్వుల మేరకు, బందర్ డీఎస్పీ సిహెచ్. రాజా పర్యవేక్షణలో ఈనెల నాలుగో తారీఖు నుంచి పదో తారీకు వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆర్. పేట పీఎస్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న 14 మందిని అదుపులోకి తీసుకుని, వారిని కోర్టులో హాజరు పరచగా,గౌరవ న్యాయమూర్తి వారికి 25,500 రూపాయలు జరిమానాగా విధించడం జరిగింది. అని ఆర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె ఏసుబాబు తెలిపారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : గురువారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి రాష్ట్ర సచివాలయం సీ బ్లాక్ నుంచి జిల్లా కలెక్టర్లతో నీటి సంరక్షణపై వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కలెక్టరేట్ నుంచి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని నీటి వినియోగదారుల సంఘాలతో కలిసి పాల్గొన్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకోవాలని, భూగర్భ జలాల స్థాయిలను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లాలోని పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరిస్తూ జిల్లాలోని గన్నవరం, బాపులపాడు, గుడివాడ, పెనమలూరు వంటి అప్ ల్యాండ్ మండలాల్లో బోరు బావుల అధిక వినియోగం వల్ల భూగర్భ జలాలు తక్కువ స్థాయిల్లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా నీటి వినియోగదారుల సంఘాల సహకారంతో భూగర్భ జలాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, పంపిణీ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు పట్ల సంబరాలు



పెదపారుపూడి ఆగస్టు 14 మేజర్ న్యూస్: రాష్ట్రంలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో పెదపారుపూడి మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో స్థానిక పిఏసిఎస్ అధ్యక్షులు కూచిపూడి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ గొరిపర్తి రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల ప్రసాద్, పార్టీ నాయకులు మాయల విజయబాబు, సజ్జా శివకుమార్, నూతక్కి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొని బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే తమ పార్టీ పట్టుకొమ్మలని ఈ ఉప ఎన్నికలలో రుజువైందని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ చౌదరి పేర్కొన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపిస్తుందని ఆయన జోస్యం చెప్పారు. వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట లలో జరిగిన ఉప ఎన్నికలలో 2 జడ్పిటిసి స్థానాలను తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### మచిలీపట్నం ఆర్డీఓ కే స్వాతి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దీనిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి కే స్వాతి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని మచిలీపట్నం ఆర్డీవో ఛాంబర్ లో రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన పిసిపిఎన్డిటి చట్టంపై ఉప జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మచిలీపట్నం డివిజన్ పరిధిలోని అన్ని స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై మాత్రమే కాకుండా అడిగినవారు, ప్రోత్సహించిన వారిపై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డివిజన్లో గల స్కానింగ్ కేంద్రాలన్నీ తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో ధరల పట్టిక, హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్ లో ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జనాభాలో స్త్రీ పురుష లింగ నిష్పత్తులలో వ్యత్యాసం లేకుండా ప్రజల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం మచిలీపట్నం డివిజన్ పరిధిలో రిజిస్ట్రేషన్ కలిగిన స్కానింగ్ కేంద్రాలు మొత్తం 36 ఉండగా, వాటిలో 6 ప్రభుత్వ,30 ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. డివిజన్ లో ప్రస్తుతం కొత్తగా స్కానింగ్ రిజిస్ట్రేషన్ కోసం 2 కేంద్రాలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బందరు డీఎస్పీ చప్పిడి రాజా, జిల్లా రోగనిరోధక అధికారి డాక్టర్ ప్రేమచంద్, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎం ధర్మతేజ, జిల్లా విస్తరణ మాస్ మీడియా అధికారి డిఎన్ నాగరత్నం, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి రాజేష్ పాల్గొన్నారు.

# కక్షిదారులు న్యాయవాదుల సౌలభ్యం కోసం ఈ సేవ కేంద్రాలు


### కృష్ణా జిల్లా జడ్జి జి.గోపి.....



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా న్యాయ వ్యవస్థలో మరింత వేగం పెంచేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో గురువారం విజయవాడలో 3 మచిలీపట్నంలో రెండు న్యాయ ఈ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కృష్ణాజిల్లా జడ్జి జి.గోపి తెలియజేశారు. మచిలీపట్నంలోని రెండు న్యాయ ఈ సేవ కేంద్రాలను జిల్లా జడ్జి గోపి గురువారం న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయ శాఖ సిబ్బంది కక్షి దారులు పోలీసు సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గోపి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో పైలెట్ ప్రాజెక్టుగా కృష్ణ గుంటూరు విశాఖపట్నం జిల్లాలలో ఈ సేవ కేంద్రాలు ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ సేవ కేంద్రాలలో ఉచితంగా కక్షిదారులకు న్యాయవాదులకు కేసుల పరిస్థితి, తదుపరి విచారణ తేదీలు ఇతర వివరాలను తెలియజేస్తారని తెలిపారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ కోసం ఈ కోర్టు యాప్ డౌన్లోడ్ చేయడం కూడా ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. సెలవులో ఉన్న న్యాయమూర్తులు గురించి వివరాలను కూడా తెలియజేస్తారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయ సేవాధికారి సంస్థల ఉచిత సేవలు ఏ విధంగా పొందాలి ప్రజలకు మార్గ నిర్దేశము ఈ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులో తీసుకొస్తున్నట్టు తెలియజేశారు. మారుతున్న చట్టాల ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ లు కోర్టు విచారణ ఏర్పాట్లు నిర్వహణ గురించి కూడా తెలియజేస్తారని, న్యాయపరమైన ఆదేశాలు తీర్పులు సాఫ్ట్ కాపీలను ఈమెయిల్ వాట్సాప్ అందుబాటులో ఉన్న ఇతర యాప్ ల ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలియజేశారు. న్యాయశాఖలో శిక్షణ పొందిన సిబ్బంది న్యాయ ఈ సేవా కేంద్రాలలో అందుబాటులో ఉండే విధంగా రెండు ఈ సేవ కేంద్రలు పనిచేస్తాయని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కక్షిదారులు న్యాయవాదులు ఉపయోగించుకోవాలని జిల్లా జడ్జి గోపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మోక్షకోట్ జడ్జి గాజుల వెంకటేశ్వరరావు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జిలు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. పోతురాజు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ,మాజీ జిల్లా ప్రభుత్వా న్యాయవాది గుమ్మడి సుబ్బారావు సీనియర్ న్యాయవాదులు శిర్వి శెట్టి నగధర్నాథ్, పుప్పాల కామేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, వేముల కోటేశ్వరరావు, జి రమణ, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సి.డి.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారం వినియోగించుకుని ఆర్థికంగా ఎదగండి

### రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పీతల సుజాత



పామర్రు ఆగస్టు 14 మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగపరచుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పీతల సుజాత పిలుపునిచ్చారు. పామర్రు మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామంలో గల ఎన్టీఆర్ మహిళా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా ఈ ప్రాంగణంలో శిక్షణ పొందిన మహిళలు, దీనిని సద్వినియోగపరచుకొని అభివృద్ధిలోనికి రావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ పొందిన మహిళలందరికీ ఆమె ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో అమలవుతున్న పథకాలు, వాటిని అమలు చేస్తున్న తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. అలాగే సిబ్బంది పనితీరు, హాజరు, అక్కడ ఉన్న వసతులపై ఆమె రికార్డులను పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు.

ఈ ప్రాంగణంలోని భవనాలకు మరమ్మతులు అవసరం ఉన్నాయని ఆమె దృష్టికి తీసుకురాగా దానిపై స్పందిస్తూ అంచనాలు రూపొందించి పంపించాలని నిధుల మంజూరుకు కృషి చేస్తానని సుజాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, గ్రామ సర్పంచ్ పడమటి దుర్గా శ్రీనివాసరావు, ఏపీడబ్ల్యూసిఐఎఫ్ సి ఇడి వి.భాను శ్రీ, ప్రాంగణం మేనేజర్ ఎస్.జుబేదా పర్వీన్, ఎం శేఖర్ బాబు, ప్రాంగణ సిబ్బంది, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు. తొలుత ఆమె గ్రామంలోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల గ్రామ సర్పంచి శ్రీనివాసరావు కుమారుడు అదృశ్యం అయిన విషయం తెలుసుకున్న ఆమె సర్పంచ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పెరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఏఆర్ పోలీస్ పెరేడ్ మైదానంలో జరగబోవు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సుందరంగా ముస్తాబవగా, గురువారం సిబ్బంది నిర్వహించిన పెరేడ్ రిహార్సల్స్ ను జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, స్వయంగా పరిశీలించారు.పెరేడ్ కమాండర్ గా బందరు డిఎస్పి సిహెచ్ రాజా వ్యవహరించారు. ముందుగా ఎస్ పి సిబ్బంది వందనం నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ జాగిలం ఎస్పీకి పూల బొకేను అందజేసి గౌరవ వందనం సమర్పించింది.అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. తర్వాత పెరేడ్ వీక్షణ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరిశీలన వాహనంలో పెరేడ్ నిర్వహించే సిబ్బందిని, విద్యార్థులను పరిశీలించారు. కవాతులో పాల్గొన్న పోలీసులు, స్కౌట్ క్యాడేట్స్‌ను ఉద్దేశించి ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ, దేశభక్తిని, జాతీయతా భావాన్ని వ్యక్తపరిచేలా కవాతు నిర్వహించాలని తెలిపారు. కవాతును పూర్తిగా పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తపరిచి ఇదే స్ఫూర్తితో రేపు కూడా రెట్టింపు ఉత్సాహం చేయాలని తెలిపారు.పోలీసు అధికారులకు సూచనలు ఇస్తూ జెండా వందనానికి విచ్చేసే ముఖ్య అతిథులకు, అతిధులకు ప్రజలకు, విద్యార్థులకు ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కార్యక్రమం మొదలు నుండి ముగింపు వరకు ప్రతి అంశంలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశాల జారీ చేశారు.

# విద్యార్థుల మానసిక ఆరోగ్యం-పోషణకు జీవన కళ ప్రాముఖ్యం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఆగస్టు 14 :** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా కొనసాగుతున్న జీరో సెమిస్టర్‌లో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు నేడు 'మానసిక ఆరోగ్యం –పోషణకు జీవన కళ ఆవశ్యకత' అంశంపై తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవన కళ నైపుణ్య శిక్షకులు దండు శ్రీనివాస రాజు విచ్చేశారు. జీవితం యొక్క కళయే జీవన కళయని, దీనిలో జీవితాన్ని ఎలా జీవించాలి, ఎలా ఆస్వాదించాలి ఎలా అభివృద్ధి పొందాలి అనే విషయాలపై ఒక నిర్దిష్టమైన ఆలోచన లేదా భావన కలిగి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ అన్నారు. ముఖ్య అతిథి దండు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జీవన కళలో సాధారణంగా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆనందాన్ని వెతుక్కుంటూ వ్యక్తిగత ఎదుగుదలకు కృషి చేస్తూ, సమాజానికి భరోసాగా ఒక సంపూర్ణమైన జీవనశైలి కలిగి ఉండడమే జీవనకళ గొప్పదనం అన్నారు. సమతుల్యత, అంతర్దృష్టి సానుకూలత, సృజనాత్మకత అనుబంధం, కృతజ్ఞత, నిరంతర అభ్యాసం వంటి అంశాల ను సమన్వయం చేసుకుంటూ జీవితాన్ని ఒక కళగా మలుచుకోవడమే జీవన కళ యొక్క ముఖ్య ఉద్దేశం అని అభిప్రాయపడ్డారు, మనం వెతుకుతున్న జ్ఞానం, సృజనాత్మకత, ఆనందం, భద్రత అన్ని మనలోనే ఉన్నాయని, అవి మన ఉనికి యొక్క సారమని శరీరం మనసు, ఆత్మలో మనం భగవంతుని సర్వ వ్యాపకత్వముతో ఏకమై ఉన్నామని తెలుసుకొని మనం ఎల్లప్పుడూ దాని సమీపంలో లేము అనుకొని మన జ్ఞానాన్నిఅభివృద్ధి పరుచుకోవాలని కోరారు. శ్వాస లేనిదే జీవితం లేదని, సుదర్శన క్రియ ద్వారా జీవితాన్ని ఉత్సాహభరితంగా ఉల్లాసవంతంగా చేసుకోవచ్చునని, అందుకు ప్రతి విద్యార్థి తన దృక్పథం, నైపుణ్యం, ఆధ్యాత్మిక జ్ఞానాలు ఎంతో అవసరమని అన్నారు. సుదర్శన క్రియ ద్వారా మనిషిలో వ్యవస్థీతమైన ఏడు స్థాయిలు శరీరం, శ్వాస, మనసు, జ్ఞానం, జ్ఞాపకశక్తి, అహం ఆత్మలను నియంత్రణ లో ఉంచుకోవచ్చునని హేతువు పలికారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ్ కుమార్, డైరెక్టర్ ఏ. ఎస్. అండ్ ఎ. డాక్టర్ ఎం కామరాజు దండు శివరామరాజుని దుశ్యాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ పి. సిద్దయ్య, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి. రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం. ఆర్. సి. హెచ్. శాస్త్రి, ఎస్. ఐ. పి. కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎల్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ ఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు




### శ్రీ మహదేవ్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్ యాదవ్

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** నిరుపేద ప్రజలకు అందుబాటులోకి వైద్య సేవలు అందించటానికి శ్రీ మహదేవ్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం ఎంతో మందికి మేలు జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మైలవరం లో నూతనంగా నిర్మించిన శ్రీ మహదేవ్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలసి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో యాభై శాతం ఖాళీలు ఉన్నాయని ఇప్పటి వరకు రెండు వేల ఐదు వందల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే మందులకు సంబంధించి వెయ్యి కోట్లు అప్పులు పెట్టిందని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం బకాయిలను పూర్తిగా చెల్లించి రోగులకు అన్ని రకాల సేవలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.ఆసుపత్రుల్లో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా,అవసరమైన మందులు లేవని ఫిర్యాదులు వచ్చినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వైద్య సేవల్లో లోటు పాట్లు ఉన్నా,తప్పుడు వైద్యం అందించే ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో గ్రామీణ ప్రాంతంలో సామాన్యులకు అందుబాటులో అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో పుట్టిన గడ్డపై మమకారంతో డాక్టర్.హరిప్రసాద్ శ్రీ మహదేవ్ హాస్పిటల్ ను పదిహేను రకాల వైద్య సేవలు, యాభై పడకలతో ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అన్నారు.హాస్పిటల్ లో పేద రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని మంత్రి సత్యప్రసాద్ యాదవ్ కోరారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మహాదేవ ఆసుపత్రి వల్ల నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. డాక్టర్ హరిప్రసాద్ సేవా భావం కలిగిన వైద్యులన్నారు.మన సొంత ప్రాంతమైన మైలవరం నడిబొడ్డున నిర్మించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. పట్టణాలకు వెళ్లకుండా మైలవరం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి మైలవరంలో నిర్మించడం వల్ల నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వైద్యులు డాక్టర్ హరిప్రసాద్ తోపాటు వారి కుటుంబ సభ్యులు కూడా వైద్యం అందించడం, నిరుపేద ప్రజలకు మేలు జరిగే విధంగా వైద్యం అందించాలని మైలవరం పట్టణంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయటంపై డాక్టర్ హరిప్రసాద్ అభినందించారు. అంతకుముందు మంత్రి సత్యప్రసాద్ యాదవ్,ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ద్వారక తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఎస్వి.ఎస్ నివృత రావుకు వేద పండితులు మంగళ వాయిద్యాలు,మేళ తాళాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రసాద్, సర్పంచ్ మంజు భార్గవి, నాయకులు ఎస్ బ్రహ్మయ్య, వైద్యులు ఎస్ అక్కయ్య నాయుడు, కనకారావు, సాయి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చాగంటిపాడు పిఏసిఎస్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ



**తోట్లవల్లూరు ఆగస్టు 14 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా కళ్ళేం వంశీ కృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులుగా మారుమూడి వసంతరావు, చాగంటిపాటి ఏడుకొండలు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మర్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్ భాస్కర్, మట్టా అమృత బాబు, డొక్కు నాగరాజు, కళ్ళేం క్రృష్ణారెడ్డి, జొన్నల జగన్ రెడ్డి, అవుతు వెంకట రామిరెడ్డి, నాగేశ్వర నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమను నియమించినదుకు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, సహకరించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధులకు, వికలాంగులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ



**తిరువూరు మేజర్ న్యూస్ :** స్థానిక ఏ పీ ఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ.సుబ్రహ్మణ్యం తన పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అమ్మ ఆశ్రమం లోని వృద్ధులకు, వికలాంగులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా శివ పరివార ప్రమదగణ శిఖర పునః ప్రతిష్ట మహోత్సవం



**విసన్నపేట మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పుట్రెల గ్రామంలో శ్రీ ఉమా దేవి సమేత ఆకేశ్వర స్వామి వారి ఆలయంలో శివ పరివార ప్రమదగణ శిఖర పునః ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం గురువారం జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు, కార్యక్రమంలో వైసిపి మాజీ ఏఎంసి చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మాజీ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు దోర్నాల దామోదర్ రెడ్డి, కాంట్రాక్టర్ బొల్లారెడ్డి సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌లో మానవతా సేవా



**గన్నవరం, ఆగస్టు14, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి తోడ్పాటుగా గన్నవరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ స్థానిక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏడు ప్లాస్టిక్ డస్ట్‌బిన్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శివాజీకి అందజేయబడినవి. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బందిలో పదిమంది మానవతా సభ్యులుగా చేరగా, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద్, ఉపాధ్యక్షులు పువ్వల ఆదినారాయణ, కార్యదర్శి వివి కృష్ణ మోహన్, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, డైరెక్టర్లు మోటమర్రి శేఖర్, శ్రీకాకుళపు సత్యనారాయణ, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి బొడ్డు కోళ్ల సంజీవరావు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యర్రగొర్ల వెంకటేశ్వరమ్మకు ఎల్ఓసి అందజేసిన ప్రభుత్వ విప్ సౌమ్య

**నందిగామ, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యర్రగొర్ల వెంకటేశ్వరమ్మ పేగు సంబంధిత సమస్యలతో బాధపడుతుండగా. ఈ విషయం స్థానిక నేతల ద్వారా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే స్పందించిన తంగిరాల సౌమ్య తన సిఫార్సు లేఖ ద్వారా 60 వేల రూపాయల ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు పత్రాన్ని ఆమోదింప చేయించి. అనంతరం గ్రామ సర్పంచ్, కూటమి నేతల కలిసి తమ కార్యాలయంలోనే వెంకటేశ్వరమ్మ కి ఆ పత్రాన్ని గురువారం నాడు అందజేశారు.ప్రజల యోగక్షేమమే కూటమి లక్ష్యమని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.తన ఆరోగ్య సమస్యపై తక్షణమే స్పందించిన తంగిరాల సౌమ్య కి, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి వెంకటేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**నందిగామ, ఆగస్టు 14, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని 17, 18 వార్డుల లో లోతట్టు ప్రాంతాలను కూటమి నేతలతో కలిసి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా 18 వ వార్డులోని రామన్నపేట రోడ్డు ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగింది పరిస్థితిని తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కూటమి నేతల సహకారంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము,17 వ వార్డు కౌన్సిలర్ బాపట్ల సాంబయ్య,18 వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ,శేషు తెదేపా నాయకులు కొమరగిరి సత్యనారాయణ ఇస్మాయిల్ జిలాని పాల్గొన్నారు.

## ఘనంగా హార్ గర్ తిరంగా కార్యక్రమం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ శ్రీ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గురువారం హార్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలనే సంకల్పంతో జాతీయత భావాన్ని పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ పథకాన్ని చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కేఆర్ మంజుల, డాక్టర్ ఎం అనిల్, డాక్టర్ పి శ్రీకాంత్, కళాశాల సిబ్బంది, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రివా క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రివా క్లినిక్ ను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు. ఇక్కడ స్కిన్, హెయిర్, ఆర్థోపెడిక్ విభాగాల్లో వైద్య సేవలు అందించనున్నారు. దీన్ని ఏర్పాటు చేసిన మైలవరం వాస్తవ్యులు డాక్టర్ చాట్ల రత్నకాంత్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హెచ్ఎంఈఎల్ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

### ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ లోని ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (ఏపీ హెచ్ఎంఈఎల్)ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం సందర్శించారు.ఆయనకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఘన స్వాగతంపలికారు. శాలువాకప్పి, శ్రీవారిబొమ్మను అందజేసి సత్కరించారు.అనంతరం ఏపీహెచ్ఎంఈఎల్లో సమావేశమై ఇరు రాష్ట్రాలకు చెందిన దీన్ని ఎలా సద్వినియోగం చేయాలనే దానిపై సమగ్రంగా చర్చించారు.ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీని నియమిస్తామని, వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచనచేసినిర్ణయంతీసుకుంటామన్నారు.అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు.ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని బిహెచ్ఈఎల్ మాదిరిగా ఏపీహెచ్ఎంఈఎల్ పనిచేసే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.థర్మల్ పవర్ స్టేషన్స్ కు అవసరమైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తులు చేసే విధంగా మార్పు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలు జరుపుకునే ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

### ఎస్.ఐ. గణేష్ కుమార్

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** కృష్ణజిల్లా ఎస్పీ. ఆర్. గంగాధరరావు ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్సై గణేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ రక్షణకు నిర్వాహకులు పోలీసువారికి సహకరించాలని, వాహనాల రాకపోకలకు ప్రజాజీవనానికి అంతరాయం కలిగించేలా మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయొద్దు,సంభందిత శాఖల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరి.త్వరలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు, యువత ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని భద్రత పరమైన చర్యల దృష్ట్యా పోలీసుశాఖ సూచించే నియమ నిభందనలు పాటించాలని కోరారు.మట్టి గణపతి ప్రతిమను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా ఉండాలని అన్నారు. పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, అధిక శబ్దాలతో కూడిన డీజే బాక్సులు వినియోగించడం వంటివి చేయరాదని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా బాణసంచా కాల్చే వద్దని సూచించారు. మండపాల ఏర్పాటుకు ముందస్తుగా అన్ని శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అన్నారు. మతసామరస్యాలకు ప్రతీకగా గణేష్ ఉత్సవాలు ఉండాలని అన్నారు. మండపాల వద్ద నిబంధనలు పాటించాలి, పోలీసు అనుమతులు తీసుకోవాలని కోరారు. రోడ్లు ఆక్రమించి గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదు, ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదు.నిబంధనలు పాటించకపోయిన లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరిగినా అనుమతి కోరిన అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

## నదీ పరివాహక ప్రాంతాలు పరిశీలన



**జగ్గయ్యపేట, ఆగస్టు 14, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తముగా కురుస్తున్న భారీ వర్షముల కారణముగా ఎన్టీయార్ జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారము జగ్గయ్యపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ మండల వ్యాప్తముగా ది.13.08.2025 సాయంత్రము నుండి అన్నిగ్రామాలు, నదీ పరివాహక ప్రాంతములైన ముక్తేశ్వరపురం, రావిరాల,వేదాద్రి,, పాలేరు పరివాహక ప్రాంతములైన అన్నవరం, బూదవాడ, రెడ్డి నాయక్ తండా, కె.అగ్రహారము, షేర్ మొహమ్మద్ పేట, మల్కాపురం, పర్యటించారు. ఈ కార్యక్రమములో నందిగామ రెవిన్యు డివిజినల్ అధికారి బాల కృష్ణ, జగ్గయ్యపేట తహసిల్దార్ మనోహర్, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె,పద్మావతి, ఏ,ఈ పంచాయతీ రాజ్ కె.శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పలు గ్రామాల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో శీతల యంత్రం ప్రతిష్ట



**మొవ్వ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాట్య క్షేత్రం కూచిపూడి అగ్రహారంలో గురువారం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శీతల యంత్రం ప్రతిష్ట( బొడ్డు రాయి) కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి శిష్య బృందం మంత్రోచ్ఛరణలతో కూచిపూడి అగ్రహారం మారుమోగింది. ఈ సందర్భంగా అగ్రహారం యువకులు తీర్థ ప్రసాదాలు అందించడంతోపాటు అన్న సమారాధన నిర్వహించారు.

## శ్రీనిధి జూనియర్ కళాశాలలో వెల్కమ్ పార్టీ



**తిరువూరు మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీనిధి జూనియర్ కళాశాలలో గురువారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులు చదువులో మంచిగా రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో, సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు,ఈ కార్యక్రమంలో వాహిని విద్యా సంస్థల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు డైరెక్టర్లు పోట్రు నాగేశ్వరరావు, ఊటుకూరు సుబ్రహ్మణ్యం, రంగా నాగేంద్ర బాబు, ముత్యాల కిషోర్ బాబు, శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేగి శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తోట్లవల్లూరులో కృష్ణా నది నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అధికారుల బృందం

**తోట్లవల్లూరు ఆగస్టు 14 మేజర్ న్యూస్ :** భారీ వర్షాల కారణంగా కృష్ణా నదికి ఎగువ నుండి వస్తున్న వరద నీటి ప్రవాహాన్ని అధికారుల బృందం గురువారం పరిశీలించింది. మండల పరిధిలోని తోట్లవల్లూరు వద్ద మండల ప్రత్యేక అధికారి, జిల్లా టూరిజం అధికారి రామ లక్ష్మణ్ తహసిల్దార్ కుసుమకుమారి, ఎండిఓ రవికాంత్, ఇతర సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు 5,58,579 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ తెలిపారు. నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీ పరివాహ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతేకాక అవసరమైతే వారందరినీ పునరావాస శిబిరానికి తరలిస్తామని, అందుకు వారు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు కూడా ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా రామలక్ష్మణ్ సూచించారు.

# ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్లో పునరావాస కేంద్రం ఏర్పాటు

### కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

### వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురు వారం పరిశీలించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు. నాయకులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. పునరావాస ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కృష్ణానదికి వరద తీవ్రత నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలను, పశువులను ఇక్కడికి తీసుకువచ్చి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణానది మధ్యలో చిన్నలంక, పెద్దలంక గ్రామాల్లో దాదాపు 200లకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. వరద తగ్గుముఖం పట్టే వరకు వారికి ట్రక్ టెర్మినల్లో తాగునీరు, భోజనం, వసతి తదితర సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పశువులకు పశుగ్రాసం కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఎటువంటి అత్యవసర పరిస్థితిని అయినా సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. వరదలపై ముందుగానే ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి నష్టం జరగకుండా చూసినట్లు పేర్కొన్నారు. ఇదిలావుండగా వరదల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో, గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి విశేష కృషి



**గన్నవరం, ఆగస్టు 14, మేజర్ న్యూస్ :** రైతుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్ పర్సన్ గోట్టిపూళ్ల వీరబాబు అన్నారు. మండలంలోని సూరంపల్లి శ్రీ గాంధీ మహర్షి ప్రాథమిక సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వీరబాబు మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నెతెస్తానని చెప్పారు. రైతులకు సకాలంలో రుణాలను అందచేసి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. 2013లో అన్ని పార్టీలు కలసి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చెప్పారు. అప్పుడు సొసైటీ టర్నోవర్ రూ.60లక్షలు ఉందన్నారు. ఆ తర్వాత అందరి సహకారంతో రూ.15 కోట్లకు తీసుకు వెళ్లినట్లు చెప్పారు. ప్రస్తుతం రూ.20 కోట్లు టర్నోవర్ ఉందని, దానిని పెంచేందుకు విశేష కృ చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అందించే ఎరువులు విత్తనాలు రైతులకు సకాలంలో అందజేస్తానని తెలిపారు. సర్పంచ్ ఈలప్రోలు వాసు, డైరెక్టర్ రామినీడు బసవ పూర్ణయ్య, బాల నాయక్, ఎంపీటీసీ సభ్యులు గండికోట సీతయ్య, బాణవత్ నీలిమ, పాలకేంద్రం అధ్యక్షుడు ఈలప్రోలు రాంబాబు సొసైటీ మాజీ అధ్యక్షుడు బెజవాడ కోటేశ్వరరావు, సొసైటీ సీఈవో జొన్నలగడ్డ సరిత, రాంబాబు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెల్లటూరు పిఎసిఎస్ అధ్యక్షులుగా చింతపల్లి సుధాకర్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆశీస్సులతో వెల్లటూరు పిఎసిఎస్ చైర్మన్‌గా చింతపల్లి సుధాకరరావు, సభ్యులుగా గుడిపూడి శ్రీనివాసరావు,జక్కుల మణి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో మైలవరం మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ మాదు ఆంజనేయులు, మైలవరం మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ ధనేకుల సాంబశివరావు,పడమర చెరువు సాగునీటి సంఘ అధ్యక్షులు పగడాల పెద్ద సాంబయ్య, గ్రామ సర్పంచి వేల్పూరి సుజానమ్మ,సోషల్ వర్కర్ మరియన్న, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సర్నాల వెంకటేశ్వరావు, కోడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు మురళి, వరప్రసాద్ మాజీ వైస్ ప్రెసిడెంట్, గుడిపుటి పుల్లారావు మాజీ పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్,కోడూరు టీడీపీ నాయకులు విజయ్ కుమార్, మన్నే రవి, మన్నే మాధవరావు, వెల్లటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కుల వేదనాయకం, పగడాల శ్రీనివాసరావు, దేశబోయిన శ్రీనివాస్, సరిపల్లి కోటయ్య, రాంబాబు, శ్రీనివాస్, వందనం, చంద్రరావు, జనసేన ప్రెసిడెంట్ చింతపల్లి సురేష్,దున్నపోతుల కృష్ణమోహన్, మారేం నాగరాజు, చింతపల్లి రవి కుమార్ ఉమ్మడి తిరుపతిరావు, చింతపల్లి యేసుబాబు,వేముల రవి, ఆకుల రామరావు, కొట్టె రాజశేఖర్, బొంతు శామ్యూల్,బొడ్డు స్వామినాదం గరికముక్కు ప్రకాశరావు యలమంద,చిన్నోడు,పల్లె జాజి, ఎలిసెల కోటేశ్వరరావు జక్కుల జోజి, రైతులు, గ్రామస్తులు పాల్గొని, జయప్రదం చేశారు.

# ప్రమాదకర స్థాయిలో - వరద ప్రవాహం







**నాగాయలంక ఆగస్టు 14 మేజర్ న్యూస్:** నాగాయలంక మండల పరిధిలోని కృష్ణ పుష్కర్ ఘాట్ వద్దన ప్రమాదకర స్థితిలో కృష్ణానది ప్రవాహం ఉధృతంగా ఉన్నది. గతంలో వరద ప్రవాహము చేత నదిలో కొంత భాగమును పూడ్చి వేసి అక్రమ వెంచర్లు వెయ్యటం వలన వరద ప్రవా హమునకు అడ్డుగా తగిలి భక్తులు స్నానమాచరించే, ప్రదేశంలో మారువడితో సుడిగుండాలు తిరుగుతూ,మనుషులకు అందనంత లోతుగా మట్టిని వరద ప్రవాహము చేత కరిగి పోయి నది మార్గంలో కలిసి భక్తులకు, పర్యాటకులకు నది ఒడ్డునే అత్యంత ప్రమాద కరముగా,లోతుగా ఏర్పడి ఇబ్బందికర పరిస్థితులు కలుగుచున్నవి.గతంలో నది ఒడ్డున ప్రమాదాలు జరుగుట చేత తాత్కాలికంగా గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు ట్రాక్టర్లతో గ్రామములో శిధిలమైన పడిపోయిన పాత ఇంటి నిర్మాణాల రాయి స్లాబ్ వంటి ముక్కలను ఇంటి యజమానికి సంప్రదించి నదీ ప్రవాహం లోని కొంత భాగమును పూడి పించి ఉన్నారు.ఉత్సవాల సమయంలో భక్తులకు యాత్రికులకు, మత్స్య కారులకు, ఇబ్బంది లేకుండా పరిష్కారం చేసినారు.మరలా కృష్ణా నదికి వరద వచ్చు చున్నది. త్వరలో వినాయక చవితి ఉత్సవాలు జరుగును. ఎటువంటి ప్రమాదాలు జరుగును అని భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా నది కన్జర్వేషన్ అధికారులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి దివిసీమ ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా చేయమని,సమస్య శాశ్వత పరిష్కార దిశగా చేయ వలసినదిగా కోరుతున్నారు.

## నీట మునిగిన పొలాలు - అన్న దాతలలో ఆందోళన



**నాగాయలంక ఆగస్టు 14 మేజర్ న్యూస్ :** దివి సీమ పరిధిలోని కృష్ణానది పరివాహ ప్రాంతమైన తీరప్రాంత రైతులు అకాల వర్షానికి వేసినటువంటి నారుమడులు సైతం నీట మునిగి, పేర్లలంక, పర్రచివర, దీన దయాలపురం,సొర్లగొంది, తలగడదీవి, బర్రెంకుల, నాలి గ్రామాల రైతులు వేసినటువంటి వరి నాట్లు సైతం మునిగి పోయి రెండు రోజులుగా నీరు పొలములో నుండి బయటకు పోకుండా ఉన్నది. రైతులు పొలాలలోకి దిగి మునిగిపోయిన పొలాలను చూసుకొని నీరు బయటకు పోయేది ఎప్పుడు జరుగునో నాటిన వర్రి మొక్కలు ఎప్పుడు తెలునో అనుచు కన్నీటితో బాధను వ్యక్త పరుచుతున్నారు అధికారులు ఇప్పటికైనా స్పందించి మురుగునీటి కాలువల ద్వారా పంట పొలాల్లో నీరు బయటకు పోయే విధంగా అడ్డుగా ఉన్న కట్టల తొలగించి,మురుగునీటి కాలువను బాగు చేయించి, పొలంలోని నీరు బయటకు పోవు దారిని ఏర్పరిచి, అధికారులు రైతులను ఆదుకోమని ఆవేదన చెందుతున్నారు.

## పెళ్లి కుమార్తెను ఆశీర్వదించిన టీడీపీ నేతలు



**ఏ.కొండూరు,మేజర్ న్యూస్ :** ఏ.కొండూరు మండలంలోని చీమలపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ సాంబశివరావు కుమార్తె విద్యావంతురాలు బెజవాడ యమున వివాహ వేడుకలు గురువారం శ్రీలక్ష్మి ఆగ్రోస్ ఆవరణలో ఘనంగా జరిగింది. టిడిపి నేతలు పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డి కృష్ణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేకల రామారావు,చీమలపాడు పిఎసిఎస్ అధ్యక్షులు బెజవాడ శంకర్, శ్రీలక్ష్మీ అగ్రోస్ అధినేత న్యాయంపల్లి రామకృష్ణా, మాజీ గ్రామ పార్టీ సెక్రటరీ జంగా కిషోర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి జంగా స్టాలిన్ పాల్గొన్నారు.

## విద్యార్థుల "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల గ్రామంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఘంటసాల ప్రధాన రహదారిలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ గురువారం నిర్వహించారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు డా. వి. సత్య ప్రియ లలిత, శాస్త్రవేత్తలు, కె. లహరి, జె. పద్మావతి ర్యాలీని వ్యవసాయ పరిశోధన స్తనంలో ప్రారంభించారు. విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బందితో కలిసి జలదీశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీని నిర్వహించారు.

## చెవుటూరు పిఎస్సిఎస్ అధ్యక్షులుగా ఈమని మురళి ప్రమాణ స్వీకారం మహోత్సవం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలం చెవుటూరు గ్రామ పీఏసీఎస్ చైర్మన్గా ఈమని. మురళీకృష్ణ కి పదవీ బాధ్యత లు చేపట్టిన శుభ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా తనపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి పి ఎస్ ఎస్ చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు రైతులకు తన వంతు ఎటువంటి మెరుగైన సేవలు అందించాలో వారికి అన్ని విధాల అండగా ఉంటానని ఆయన తెలిపారు గ్రామ పెద్దలు వంగూరి. ఆనంద్ కుమార్ గ్రామ పార్టీ సెక్రటరీ, మంద. ఇశ్రాయేలు బూత్ కన్వీనర్,, మాజీ సర్పంచ్ బద్రి వెంకటేశ్వరరావు ఎంపీటీసీ తదితరులు పిఎసిఎస్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు

**జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసిన ఏపీజేఎఫ్ నేతలు**

**అప్పటికప్పుడే వివిధ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించిన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కోలుసు పార్థసారథి**

**మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రి తో మాట్లాడి వీలు ఉన్నంత తొందరలో పరిష్కరిస్తానని మంత్రి హామీ.**



అమరావతి, ఆగస్టు 14, మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కోలుసు పార్థసారథి పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జర్నలిస్టులు ఇప్పటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని, ఆగస్టు 30 లోపల నూతన అక్రిడేషన్ మంజూరు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు పి శివ రాజేష్ నేతృత్వంలోని బృందం గురువారం సాయంత్రం సెక్రటేరియట్ లో మంత్రి పార్థసారథి కి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పరిమితి రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో చలామణి అయ్యేవిధంగా తగు ఆదేశాలు ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఏపీజేఎఫ్ చొరవ తో అమలులోకి వచ్చిన జర్నలిస్ట్ బీమా పథకాన్ని 10 లక్షలు నుంచి 20 లక్షలకు పెంచి తక్షణమే అమలు చేయాలని, 20 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న విధంగా 15,000 పెన్షన్ మంజూరు చేయాలని, జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ కు 100 కోట్లు కేటాయించి పాత్రికేయ మిత్రులకు భరోసా కల్పించాలని, గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జర్నలిస్టు వ్యవస్థలపై వచ్చిన జీవోను పున పరిశీలించి జర్నలిస్టుల ఇంటి నిర్మాణ కలను సాకారం చేయాలని, జర్నలిస్టులకు వేజ్ బోర్డుపై కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఏపీజేఎఫ్ నేతలు మంత్రి నీ కోరారు. ఏపీజేఎఫ్ నేతలతో గంటకు పైగా సమావేశమైన మంత్రి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి జర్నలిస్టుల 10 లక్షల బీమా పథకం పై, అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల పరిమితి 20 లక్షలకు పెంపుపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. జర్నలిస్టుల పెన్షన్ ఇళ్ల నిర్మాణం పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిలో ఉన్నాయని వాటిని అందించేందుకు కృషి చేస్తామని మంత్రి ఏపీజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి గాంధీ బాబు,ఏపీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు మద్దినేని అనిల్, గౌరవాధ్యక్షుడు ఈశ్వర్, ఎపిజేఎఫ్ నాయకులు చక్రధర్, లిఖిత, సీనియర్ జర్నలిస్ట్ సంఘం నాయకులు ఏ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రేపే కంచికచర్ల ఏఎంసి చైర్మన్‌గా కోగంటి బాబు ప్రమాణ స్వీకారం



**కంచికచర్ల ఆగస్టు 14 మేజర్ న్యూస్ :** కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం ఈ నెల16వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు కంచిక చర్ల మార్కెట్ యార్డ్‌లో జరుగుతుందని అధికారులు తెలియ జేశారు.రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులను ప్రకటిం చిన సందర్భంగా కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీలు ప్రమాణ స్వీకార మహోత్సవానికి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ వివరాలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గౌరవాధ్యక్షురాలు, కోగంటి వెంకట సత్యనారాయణ(బాబు), కంచికచర్ల మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ పరిటాల,తోట రవిబాబు వైస్ చైర్మన్, దాచవరం, వీరులపాడు మండలం, కమిటీ సభ్యులుగా కోట విశ్రాంతమ్మ, రొంపిచర్ల శ్యామ్, జనిగొర్ల వెంకట్రావమ్మ, కణితి సుబ్బారావు, షేక్ మస్తాన్ వలీ, గొల్లపల్లి లక్ష్మీ శాంతకుమారి, బోయిన లక్ష్మీ, మేడి వరలక్ష్మి,నాయిని త్రివేణి, మామిళ్లపల్లి సునీత, బాణవత్ త్రివేణి,జూలూరి విశ్వనాథం,తేళ్ల కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ చౌటపల్లి, వీరులపాడు మండలం, సర్పంచ్ వేల్పుల సునీత, కంచికచర్ల గ్రామ పంచాయతీ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సంగ్రామ ఆగ్రి ట్రేడింగ్ డైరెక్టర్, మార్కెటింగ్ అధికారి. రాష్ట్ర మంత్రులు,ఎన్టీఆర్ కృష్ణ జిల్లాల ఎమ్మెల్యేలు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మొదలగు వారు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.



## వరద నీటిలో ఆర్టీసీ బస్టాండ్

**కంచికచర్ల ఆగస్టు 14 మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కంచికచర్ల ఆర్టీసీ బస్టాండ్ నీట మునిగింది. బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది. బస్సులు బస్టాండ్ లోకి రావడం బంద్ అయ్యాయి.బస్టాండ్ బయట నుంచి బస్సులు తిరిగి వెళ్తున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్ష కాలం వచ్చింది అంటే కొన్ని రోజులు బస్టాండ్ లోపలికి ప్రయాణికులు,బస్సులు వెళ్ళే పరిస్థితులు కనిపించవు. స్థానిక బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ కు భారీగా ఆదాయం వనకూరుతుంది. ఆదాయం ఉన్నప్పటికిని బస్టాండ్ మరమ్మతులు చేయించేందుకు ఆర్టీసీ అధికారులు ముందుకు రాకపోవడాన్ని స్థానికులు, ప్రయాణికులు తప్పు పడుతున్నారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీటితో చిన్న జలపాతంలా దర్శనం ఇవ్వటం ప్రతి సంవత్సరం అలవాటుగా మారింది. ఇప్పటికైనా బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని ఆర్టీసీ వారు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.



## పెరుగుతున్న వరద... అప్రమత్తమైన అధికారులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణానది కి వరద తాకిడి పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తంగా వరద ప్రాంతాలను పరిశీలించారు. గురువారం నదీ గర్భంలో ఉన్న పాత ఎడ్లంక వాసులు నది పాయ దాటే సమయంలో అప్రమత్తంగా ఉండి లైఫ్ జాకెట్లు ధరించాలని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు గ్రామస్తులకు సూచించారు. మండల పరిధిలోని పాత యడ్లంక గ్రామస్తులు వరదలు వచ్చిన ప్రతిసారి కృష్ణ నది పాయలో పడవ పై ప్రయాణం చేయాల్సి వస్తుంది.ఆ సమయంలో తప్పనిసరిగా భద్రత ప్రమాణాలు పాటించాలని, లైఫ్ జాకెట్‌లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు కృష్ణా నదికి గంట గంటకుఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామస్తులు పునరావాస కేంద్రానికి తరలివచ్చేందుకు సిద్ధం కావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీడీవో ఎం వనజ తోపాటు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పాత ఎడ్లంక వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన తెలుగుదేశం నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణానది గర్భంలో ఉన్న పాత హెడ్లంక వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలుగు దేశం పార్టీ నాయకులు పర్యటించారు.గురువారం మండలం పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలో వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుగు దేశం నేతలు పరిశీలించారు.వరద బాధితులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి నిత్యావసరాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన పంటలు, ఆస్తుల వివరా లను నమోదు చేయాలని, ప్రభుత్వ పరంగా తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు.ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అన్ని విధాలా సహాయం అందిస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ,ఘంటశాల రాజమోహన రావు,షేక్ బాబావలి,మేడికొండ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతంలో పోలీస్ పహారా



**కంచికచర్ల ఆగస్టు 14 మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా కురు స్తున్న అధిక వర్షాలకు కంచికచర్ల నుండి చెవిటికల్లు వెళ్లే రహదారిలో బైపాస్ పక్కనే ఉన్న శుద్ధ వాగు వరద ఉధృతి బాగా పెరిగింది. వరద ఉద్ధృతి పెరగడంతో శుద్ధ వాగు వద్ద వాహనాలు రాకపోకల కు అంతరాయం కలిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసు వారు పికెటింగ్ ఏర్పాటు చేశారు. స్థానిక స్టేషన్ కానిస్టేబుల్ ఉపేంద్ర వాగులో నుండి వాహనాల రాకపోకలను జరుపుకుండా విధులు నిర్వహించారు.

## పొంగిపొర్లుతున్న వాగులు



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పొంగిపొర్లు తున్న వాగులు వద్ద పరిస్థితులను గురువారం పరిశీలించిన మండల తహసిల్దార్ కే. లక్ష్మీ కళ్యాణి, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రసాద్.

## కొనసాగుతున్న వరద ఉద్రిత్తి



**తిరువూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని గంపలగూడెం మండలం వినగడప, తోటమూల గ్రామాల మధ్య ఉన్న కట్టలేరు వాగుకు పోటెత్తిన వరదనీరు, ఎగువున తెలంగాణతో పాటు స్థానికంగా కురిసిన వర్షాలకు వరద ఉద్రిత్తి కొనసాగుతుంది. శివారు 20 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి, ప్రజలు వాగు దాటకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



## నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన అధికారులు

పెదపారుపూడి ఆగస్టు 14 మేజర్ న్యూస్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెదపారుపూడి మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో పలు ఇళ్ళు నీట మునిగాయి. గురువారం తహసిల్దార్ బి. శ్రీను నాయక్ మోపర్రు గ్రామంలో పర్యటించి నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎండిఓ జె.విమాదేవి, డిప్యూటీ ఎండిఓ వంగా శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారి ఫణికుమార్ లతోపాటు పలువురు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. వర్షాల కారణంగా నీట మునిగిన ఇళ్ళ వివరాలను సేకరించి పై అధికారులకు నివేదిక పంపిస్తామని ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీను నాయక్ తెలిపారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999